నాడు ఆదర్శం..నేడు అధ్వానం

ప్రధాన రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

కొడంగల్, ఏప్రిల్ 10 : మండలంలోని హస్నాబాద్ నియోజకవర్గంలో ఓ పెద్ద గ్రామం. గతంలో పారిశుధ్యం, పచ్చదనం అన్నింటా ఆదర్శంగా నిలిచింది. గ్రామంలోని మహబూబ్ నగర్-చించోలి 167 హైవే రోడ్డు నేడు బురదమయంగా మారి ప్రయాణాలు చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ప్రయాణికులతో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మురుగు ప్రధాన రోడ్డు ప్రదేశంలో చేరి ముందుకు వెళ్లే పరిస్థితులు లేకపోవడంతో రోడ్డుపై పారుతుంది. దాంతో రోడ్డుపై వెళుతున్న క్రమంలో వాహనాల వల్ల పాదచారులపై మురుగు నీరు చిమ్ముతూ ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని స్థానికులు, ప్రయాణికులు పేర్కొన్నారు. ఈ రోడ్డుపై చాలా వరకు వాహనాలు ప్రయాణిస్తుంటాయని, ప్రతీ సారి ఇటువంటి ఇబ్బందులు తరచూ తలెత్తుతున్నట్లు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై వెళ్లే క్రమంలో ఆచూతూచీ చూసి ఆ ప్రాంతాన్ని దాటుతున్నట్లు తెలుపుతున్నారు.ఇప్పటికైనా అధికారుల స్పందించి రోడ్డుపై పారుతున్న మురుగును తొలగించాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు

గ్యాస్ ధర పెంపుపై ఫైర్

తాండూరు: గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తాండూరు, ఏప్రిల్ 10: కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీపీఐ నాయకులు భగ్గుమన్నారు. గురువారం తాండూరు పట్టణంలో ఖాళీ సిలిండర్లతో సీపీఐ నేతలు నిరసన తెలిపారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై అదనంగా రూ.50 పెంచడం దారుణమన్నారు. కార్పొరేట్ కంపెనీలు, బడా పారిశ్రామికవేత్తలకు రూ.లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ కేంద్రం పేదలపై పెను భారం మోపుతుందని మండిపడ్డారు. బీజేపీ సామాన్య ప్రజలకు కలిగిస్తున్న ఇబ్బందులపై తిరుగుబాటు చేయాలన్నారు.

పరిగి: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన వంటగ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం పరిగిలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై వంటగ్యాస్ సిలిండర్లతో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ కేంద్రం ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. పేదలు ఉపయోగించే వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచడం నేరుగా భారం మోపడమేనని అన్నారు. డీజిల్ ధరల పెంపుతోను పరోక్షంగా పేదలపై భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వమని, అందువల్లే వంటగ్యాస్‌పై సబ్సిడీని తగ్గించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హబీబ్, సత్యయ్య, యాదయ్య, రఘురాం, వెంకటయ్య, సీహెచ్ సత్యయ్య, మొగులయ్య, బాల్‌రాజ్, జంగయ్య పాల్గొన్నారు.

పరిగిలో సిలిండర్లతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలం అందజేత

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 10 : హకీంపేట్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నిర్మాణం కోసం భూమి సర్వే నిర్వహించినట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు.గ్రామ శివారులో గల సర్వే నంబర్ 252లో ఎకరా 10గుంటల భూమిని హెల్త్ డిపార్టుమెంట్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, సర్వేయర్ మహేష్, ఏఈ వివేక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల క్లాత్ పంపిణీ

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 10 : దుద్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల క్లాత్‌ను మండల విద్యాధికారి విజయరామారావు,ఎంపీడీవో మహేశ్ మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఖాజా, ఏపీఎం,అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై గ్రామస్తులకు అవగాహన

కులకచర్ల, ఏప్రిల్ 10 : రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు, మండల కార్యదర్శి గోపాల్‌నాయక్, బోయిని కృష్ణయ్య, బాలకృష్ణ, భాస్కర్, సోమలింగం, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

పర్వతాపూర్‌లో సమస్యలు కోకొల్లలు

- మూలనపడ్డ చెత్త సేకరణ ట్రాలీ
- పారిశుధ్య నిర్వహణ శూన్యం
- తాగునీటికి తండ్లాట

మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం

పల్లె ప్రకృతి వనం గేట్ దుస్థితి.

తాండూరు రూరల్, ఏప్రిల్ 10: తాండూరు మండలం, పర్వతాపూర్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయి. పారిశుధ్య నిర్వహణ సరిగా లేక మురుగు కాలువల్లో గడ్డి మొలిచింది. గిరిజనులు నివసించే తండాలో తాగునీటి సమస్య మొదలైంది. గ్రామంలో రెండు బోర్లు ఉండగా, ఒకటి బోరు మాత్రమే పని చేస్తుంది. మరోబోరు పాడైపోవడంతో గిరిజనులకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గతంలో గ్రామంలో పారిశుధ్య కార్మికుల చేత ఎప్పటి కప్పుడూ తడి, పొడి చెత్త సేకరణ చేసేవారు. చెత్త సేకరించే ట్రాక్టర్ ట్రాలీ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మూలకు పడింది. నిర్వహణ లేక పోవడంతో పల్లె ప్రకృతి వనం గేటు ఊడిపోవడంతో పందులు యథేచ్ఛగా పల్లెపకృతివనంలోకి వెళుతున్నాయి. పర్వతాపూర్ గ్రామంలోని గిరిజన కాలనీ (తండా)లో మంచీనీటి కొరత తీవ్రంగా ఉంది. పై భాగంలో ఉన్న గిరిజనులను తాగునీరు అందడంలేదు. కింద ఉన్న గ్రామస్తులకు మాత్రమే తాగునీరు వస్తోంది. మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తోందో తెలియదని గ్రామస్తులు అంటున్నారు. ఉన్న బోర్లైనా మరమ్మత్తు చేసి, తాగునీరు అందించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.



నిరుపయోగంగా చెత్త సేకరణ ట్రాక్టర్ ట్రాలీ

తాగునీరు రావడంలేదు

గిరిజన కాలనీలో తాగునీరు లేదు. తాగు నీటి కోసం గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో రెండు బోర్లు ఉంటే, గిరిజనులకు నీరందించే బోరు పాడైపోయింది. మరో బోరు ఉన్నా పైకి నీరు రావ డంలేదు. అధికారులు స్పందించి వెంటనే కొత్త బోరు వేసేందుకు చర్యలు తీసుకోవాలి.

– లాల్యానాయక్, గ్రామస్తుడు, పర్వాతాపూర్

రోడ్డును బాగు చేయండి

నవాబుపేట, ఏప్రిల్ 10 : నిత్యం ఎంతో రద్దీగా ఉండే ప్రాంతం మండల కేంద్రం సమీపంలోని చిట్టిగిద్ద ఎక్స్ రోడ్డు. ఈ రోడ్డును బాగుచేయాలని వాహనదారులు, ప్రయాణికులు ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టున్నా ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా గుంతలమాయంగా ఉన్న రోడ్లను పూడ్చి వాహనదారుల ఇక్కట్లు తీర్చాలని స్థానికులు, రైతులు వేడుకుంటున్నారు. రైతులు తాము పండించిన పంటలను హైదరాబాద్‌లోని మార్కెట్‌కు తీసుకెళ్లాడానికి ప్రధానమైన రోడ్డు మార్గం. చిట్టిగిద్ద, వికారాబాద్, అర్కతల తిమ్మారెడ్డి పల్లి, మాదారం, మీనపపల్లి కలాన్ గేట్‌వనంపల్లి గ్రామాలకు వెళ్లడానికి ఇదే ప్రధానమైన రోడ్డు. ఇంత రద్దీ గల ప్రాంతంలో బీటీ రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉందని ఇప్పటికైనా ప్రజలు, రైతులకు ఇబ్బంది కలుగకుండా రోడ్డును మెరుగు పర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

వికారాబాద్, ఏప్రిల్ 10 : వికారాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని వివిధ మండలాలలో గల ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వికారా బాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించడానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడానికి 11 గంటల నుంచి 12 గంటల లోపు 9959226252 నంబర్ ను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన..

కులకచర్ల, ఏప్రిల్ 10 : చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని కామునిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ, సూపర్ వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్ పండరీ బాయి అన్నారు. గురువారం కులకచర్ల మండల పరిధిలోని కామునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయన్నారు. తల్లి గర్భం దాల్చిన నాటి నుంచి పుట్టిన రెండు సంవత్సరాల వరకు నిర్వహించే ప్రక్రియను 1000 రోజుల ప్రణాళిక అంటారని, ఇందులో 9నెలలు శిశువు గర్భంలోనే ఉంటారని, గర్భంలో ఉన్న సమయంలో తీసుకోవల్సిన ఆహార నియమావళిని, బిడ్డ పుట్టిన తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు రజిత, లలిత, ఆశా కార్యకర్త బాలమణి, ఆయా కవిత, పాఠశాల కమిటి చైర్మన్ మూసరి కిష్టమ్మ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం..

కులకచర్ల, ఏప్రిల్ 10: చౌడాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు చౌడాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు, ఇన్‌చార్జి ఎంపీడీవో సోమలింగం, ఎంపీడీవో సూపరింటెండెంట్ సురేశ్, మండల వ్యవసాయాధికారి పరిమళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూ.లక్ష అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 10 : వికారాబాద్ పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు తనవంతుగా గురువారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి రూ. లక్ష విరాళం అందజేశారు. మహనీయుడి ఆలోచనలు సమాజంలోని ప్రజలకు చేరువ అయ్యేలా పని చేయాలని, ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కులకచర్ల, ఏప్రిల్ 10: బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. కులకచర్ల మండల కేంద్రానికి చెందిన చెలిమిళ్ల బాలముకుందం, గణేశ్‌ల మాతృమూర్తి లక్ష్మిదేవమ్మ మంగళవారం మృతి చెందడంతో గురువారం వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొత్తబలిజరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సోసైటీ డైరెక్టర్ కటికె నర్సింహులు, నాయకులు చుక్కయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ సవరణ పేరిట రిజర్వేషన్లకు ముప్పు

రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 10: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం అధిష్టానం పిలుపు మేరకు గురువారం పరిగిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మలుపులతో తిప్పలే..

ధారూరు, ఏప్రిల్ 10 : ధారూరు మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామం నుంచి మోమిన్‌ఖుర్దు గ్రామం వరకు వాహనదారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తున్నది. రోడ్డుకు ఇరువైపులా చెట్లు వేపుగా పెరగడంతో ప్రయాణం చేయాలంటేనే ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఎదురుగా ఏం వస్తుందో తెలియని పరిసితి నెలకొంది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామప్రజలు కోరుతున్నారు.

PUBLIC NOTICE

We are investigating the title of Yellamula Sanjeeva Reddy, in relation to the land parcels situated at Rudraram Village, Shabad Mandal, Ranga Reddy District, bearing Survey Numbers, extent and boundaries as described in the schedule hereunder and hereinafter referred to as the **"Schedule Property."**

If any person or persons having any concerns, claims, rights, interests or whatsoever contentions in respect of the Schedule Property, they may put forth their objections with valid evidence within a period of 14 (Fourteen) days from the date of this publication, failing which Our Clients will proceed to conclude the sale transaction in its favour and any objections received thereafter will not be entertained.

SCHEDULE PROPERTY

All that agricultural land admeasuring Acres 4-14 Guntas comprising in Acres 1-00 Guntas in Survey No. 40/A; Acres 1-02 Guntas in Survey No. 40/A2; Acres 1-26 Guntas in Survey No. 40/AA1; Acres 0-12 Guntas in Survey No. 40/E/1 and Acres 0-14 Guntas in Survey No. 40/E/1/1, situated at Rudraram Village, Shabad Mandal, Ranga Reddy District and bounded by as detailed below: **NORTH:** Land of U.Laxmaiah, **SOUTH:** Nagaraguda to Shamshabad Road, **EAST:** Land of Srinivas Rao, **WEST:** Land of Tukaram Sirvi.

PRANAV BHOGARAJU, Advocate
3rd Floor, Iktara, Plot Nos. 10 & 11, Kavuri Hills, Guttala Begumpet, Hyderabad-500 033,
pranav@lawofficesofmvp.com,
+91 98499 90956.

కులకచర్ల, ఏప్రిల్ 10 : పరిగి నుంచి ముజాహిద్‌పూర్ గ్రామానికి వెళుతున్న కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్, ముజాహిద్‌పూర్ గ్రామస్తులు మార్గమధ్యంలో వస్తుండగా రాంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గాలి, వాన దుమారంతో చెట్లు విరిగి నడిరోడ్డుపై పడ్డాయి. అటువైపు నుంచి వస్తున్న కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు తొటి మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు అనంతయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని కృష్ణయ్యలతో కలిసి రోడ్డుపైన విరిగి పడ్డ చెట్లను తొలగించి రోడ్డును క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిని భీమయ్య, టప్ప రాములు, బోయిని బిచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

దోమ, ఏప్రిల్ 10: దోమ మండల పరిధిలోని రాకొండ తండాకు చెందిన గోవింద్ నాయక్‌కు ఆరవై వేల రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సహకారంతో బాధితుడికి అందజేసినట్లు బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల వెంకటమ్మ, వెంకటయ్య, నారాయణ, నర్సింగ్ నాయక్, పాండు, లక్ష్మణ్, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా నైట్ షెల్టర్ ..

- రూ.46లక్షలతో నిర్మాణం పూర్తి
- ఉపయోగంలోకి తేవాలంటున్న ప్రజలు

వికారాబాద్‌లో నిరుపయోగంగా ఉన్న నైట్ షెల్టర్

వికారాబాద్, ఏప్రిల్ 10 : గతంలో వికారాబాద్ జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు, ప్రజలకు రాత్రి సమయాల్లో ఉండేందుకు సరైన సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి ఇబ్బందులు పడకూడదని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్‌యూఎల్‌ఎం నిధులు రూ. 46లక్షలతో జిల్లా కేంద్రంలో అన్ని వసతులతో కూడిన నైట్ షెల్టర్ నిర్మాణం చేపట్టారు. దీంతో వికారాబాద్‌కు ధాన్యం, ఇతర పంటలను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు ఆలస్యం అయితే నైట్ షెల్టర్‌లో నిద్రించి ఉదయం వెళ్లాల్సి వచ్చేది. నిర్మాణాలు పూర్తి కావడంతో రైతులకు ఇబ్బందులు తొలగిపోయాయని సంతోషపడ్డారు. నైట్ షెల్టర్ నిర్మాణం పనులు పూర్తి అయి దాదాపు రెండు సంవత్సరాలు గడిచాయి. అప్పటి నుంచి ప్రారంభించ కపోవడంతో వృథాగా పడి ఉంది. రోజులు గడుస్తున్న కొద్ది నైట్‌షెల్టర్ శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పాటి మరమ్మతులు చేపడితే ఎంతో మందికి రైతులకు ఉపయోగకరంగా మారుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి త్వరగా నైట్‌షెల్టర్‌లను అందుబాటులోకి తీసుకరావాలని వారు కోరుతున్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ | డిమాండ్ ప్రకటన

హైదరాబాద్ రీజనల్ బిజినెస్ ఆఫీస్-I): ఇం.నెం.9-27/1, మొదటి అంతస్తు, లలిత నగర్, బిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 006, తెలంగాణ.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)క్రింద ప్రకటన

రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీమతి కప్పటి భారతమ్మ భర్త స్వర్గీయ కె.బాబు, 2) శ్రీ కప్పటి సంతోష్ కుమార్ తండ్రి స్వర్గీయ కె.బాబు, 3) శ్రీమతి మస్కా క్రిష్ణవేణి భర్త కె.సంతోష్ కుమార్, **అందరి నివాసం:** ఫ్లాట్ నెం.140, MBR నగర్, భాల్సా ఇబ్రహీంపట్నం గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా-501506, **డిమాండ్ నోటీసు తేది:** 03.04.2025, **బకాయి మొత్తం:** 03.04.2025 **నాటికి రూ.**51,95,263/- తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మొదలగు వాటితో. **NPA తేది:** 30.03.2025.

స్థిరాస్తి వివరణ: MBR నగర్, భాల్సా ఇబ్రహీంపట్నం గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వేనెం.351 మరియు 352లో 200 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.140పై ఇం.నెం.1-7-MB0009 (PTIN No.1178005393) ఆవరణ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.139పై ఎసిసి షీట్ రూమ్, దక్షిణం: ప్లాట్ నెం.141పై ఇల్లు, తూర్పు: మల్లారెడ్డి యొక్క ప్లాట్ నెం.163పై ఇల్లు, పడమర: 30' వెడల్పు రోడ్.

మా ఇబ్రహీంపట్నం శాఖ నుండి మీచే పొందిన రుణాలు వడ్డీ మరియు వ్యయాలతో పైన తెలిపిన బకాయి మొత్తంతో నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవి. మీకు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో కొరియర్/ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) లోని సెక్షన్ 13(2) క్రింద వివరమైన డిమాండ్ నోటీస్ మేము జారీ చేశాము, అది అందజేయబడకుండా తిరిగి వచ్చినది.

60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం అయినచో సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం రుణగ్రహీతకు స్వంతమైన సెక్యూరిటీల స్వాధీనత చేసుకొను మా ఉద్దేశ్యంను తెలియజేయడమైనది. మీకు సూచించడమైనది ఏమనగా: 1) మరింత మరియు పూర్తి వివరాలకు దిగువ సంతకందారు నుండి మీకు పంపబడిన మరియు కొరియర్/పోస్టల్ అథారిటీల ద్వారా తిరిగి వచ్చిన ఒరిజినల్ నోటీస్/ కవర్ పొందగలరు మరియు 2) SARFAESI చట్టం క్రింద తదుపరి చర్యను నివారించేందుకు పైన రిఫర్ చేయబడిన నోటీస్ తేదీనుండి 60 రోజులలోగా వడ్డీ మరియు వ్యయాలతో బకాయి మొత్తాన్ని చెల్లించవలెను.

తేది: 10-04-2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ | తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తరపున